

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 24, ఏప్రిల్ 2025

4 పేజీలు




## ఎన్నికల ప్రక్రియ బలోపేతంలో
# రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకం

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





రాయచోటి ఏప్రిల్ 23 మనం న్యూస్: ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు మరియు సూచనలు కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారుబుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ - 2025, పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు వివిధ రకాల ఫారములు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా ముందుగా డిఆర్ఓ మధుసూదనరావు రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు గత సమావేశంలో బిజెపి నాయకులు స్థాయి లోకేష్ మాట్లాడిన ఈవీఎంల ధ్వంసం పై మాట్లాడుతూ ఆ కేసు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దగ్గర విచారణలో ఉందని పేర్కొన్నారు పోలింగ్ కేంద్రాల మార్పులు మరియు చేర్పులు కొన్ని ప్రదేశాలలో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ - 2025 ప్రక్రియలో భాగంగా మార్పులు మరియు చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఓటర్ల సవరణ బి ఎల్ వోలు, వివిధ రకాల ఫారములు తదితర అంశాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులను అడగగా అభ్యంతరాలు ఏమీ లేనట్లుగా వారు తెలిపారు కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మరియు మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు ఈవీఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా జిల్లా కలెక్టర్ గారికి సమ్మతిస్తూ డిఆర్ఓ కు తగిన ఆదేశాలు జారీ చేశారు సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిఆర్ఓ తో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ సందర్శించారు

ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## పర్యాటకులు పై ఉగ్రదాడి అమానవీయ చర్య...

**జనసేన ఇచ్చార్జ్ దేవర మనోహర్.**

చంద్రగిరి ఏప్రిల్ 23 మనం న్యూస్: జమ్మూకాశ్మీర్ లో పర్యాటకులు పై ఉగ్రదాడి అమానవీయ చర్య అని చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 28 మంది పర్యాటకులను హతమార్చిన దుశ్చర్యను నిరసిస్తూ... మృతులకి నివాళిగా బుధవారం జనసేన పతాకాన్ని చంద్రగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో అవనతం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు సంతాపం దినాలు పాటించడం జరుగుతుంది. జమ్మూకశ్మీర్లో పర్యటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించింది. బాధితులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. సాయంత్రం టవర్ క్లాక్ దగ్గర క్యాండిల్ ర్యాలీ చేపట్టబోతున్నామని దేవర మనోహర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సునీల్,రాకేష్,మధు రాయల్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన తహసీల్దార్

**మండలానికి తలమాణికం.. జడ్పీటీసీ... సోమశేఖర్ రెడ్డి**



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 23: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది

ఈసమావేశంలో జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఖర్చులు తప్ప ఆదాయంలేక దిగాలు పడుతుంటే సర్వే నెంబర్ సరిధిదాలని రైతు మోరపెట్టుకున్న కరుణించని అధికారి ఆఖరికి 75 వేలు లంచం తీసుకొంటు ఏసీబీ కి పట్టు బడ్డాడు ప్రభుత్వ అధికారులపైన ప్రభుత్వం పైన ప్రజల్లో నమ్మకం లేకపోతుందడంతో వ్యతిరేకత రోజు రోజుకు పెరుగుతుంధన్నారు అధికారులు ప్రజలకు పెతందారులుగా కాకుండా జవాబు దారులుగా వ్యవహారించాలన్నారు అనంతరం పలు శాఖ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వాటి పని తీరును తెలియజేశారు ముఖ్యంగా వేసవి భానుడి ప్రతాపంకు త్రాగునిటీ సమస్యలు పెరిగే అవకాశం వునందున అధికారులు సర్పంచ్, ఎంపీటీసీ లు స్పందిచలన్నారు హౌసింగ్, పశు వర్ధక శాఖ, ట్రాన్సకో, హెల్త్, వ్యవసాయ శాఖ,అటవీశాఖ అధికారులదృష్టికి పలు సమస్యలను ప్రజా ప్రతినిధులు తీసుకురావాడంతో సానుకొలంగా స్పందించిన అధికారులు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరి బాబు,డాక్టర్ గిరీష, %ఖుశీ% మాధవి,వైస్ ఎంపీపీ అమరావతి, కో అప్సన్స సభ్యులు ఇమ్రాన్,సర్పంచ్ లు ఎంపీటీసీ లు పలువురు అధికారులు ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన: సీఐ సత్యనారాయణ

రామసముద్రం ఏప్రిల్ 22 మనం న్యూస్ :మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించిన సి ఐ సత్యనారాయణ.రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎవరు కూడ ఎలాంటి చెడు కార్యకలాపాలకు పాల్గొనరాదని వారిని హెచ్చరించారు. గొడవలకు పోయి మీ కుటుంబాలను వీధి పాలు చేసుకోకూడదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై జి. రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పహాల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి సంతాపం.

**ఇది పాకిస్థాన్ ప్రేరేపిత ఇస్లాం సంస్థల పిరికిపంద చర్య.- కొట్టే సాయి.**






నిన్నటి రోజున కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదులు దాడిలో మరణించిన వారికి ఈ రోజు జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ "కాశ్మీర్ లోని పహాల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీవ్రంగా ఖండించారు అని,ఈ దాడిలో మరణించిన వారికి సంతాపంగా మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు అని,అందులో భాగంగా ఈ రోజు శ్రీకాళహస్తిలో కొవ్వొత్తులతో మరణించిన వారికి సంతాపం తెలియజేయడం జరిగింది అన్నారు.

అలాగే ఈ దాడిని పిరికి పందల చర్యగా అభివర్ణించారు, నిరాయుదులు అయిన పర్యాటకులను చుట్టుముట్టి కాల్పులు జరపడం సిగ్గుచేటు అని,ఈ పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం ఉగ్రవాదుల చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు కుమార్,గరికపాటి చంద్ర,ఈర్ల చిరంజీవి,భాస్కర్,కాపునాడు నాయకులు పగడాల ప్రతాప్,రాఘవ,ఢిల్లీ బాబు,జానీ బాషా,హుస్సేన్,ఉస్మాన్,యూసఫ్,సురేష్ బాబు,రఘు,బాబీ, శశి, విష్ణు, ప్రతాప్, సంతోష్, రాహుల్, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ బడిలో మెరిసిన ఆణిముత్యం









సుండుపల్లి ఏప్రిల్ 23 మనం న్యూస: తాజాగా విడుదలైన టెన్త్ ఫలితాల్లో అన్నమయ్య జిల్లా విద్యార్థులు అద్భుతంగా రాణించారు పదవతరగతి ఫలితాలలో రాయవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని షేక్ అఫియా 588 మార్కులతో ప్రథమ స్థానం పదవతరగతి ఫలితాల్లో రాయవరం విద్యార్థిని ల ప్రభంజనం

సుండుపల్లి మండలంలో పదవతరగతి ఫలితాలలో రాయవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని షేక్ అఫియా 588 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించింది అని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ గారు తెలిపారు ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ తిమ్మసముద్రం విద్యార్థి బి రామ జగదీష్ 581 మార్కులతో ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పించ నయోమి హీలిన 581 సాధించాడు 579 మార్కులతో రాయవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని షేక్ వఫా తృతీయ స్థానంలో నిలిచింది మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మండల విద్యాశాఖ అధికారి 1 వెంకటేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు ఎస్ ఎస్ సి ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన విద్యా అవకాశాలు బలోపేతమయ్యాయిని ప్రాథమికంగా పాఠశాలల మౌలిక సదుపాయాలతో పాటు విద్యాబోధన కూడా మెరుగుపడిందని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ రవీంద్ర నాయక్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు





తిరుపతి,ఏప్రిల్ 23, మనం న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా యువజన కరుణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం పద్మావతి అతిథి గృహంలో రవాణా శాఖా మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రహదారి ప్రమాదాల పై రవాణా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ శ్రీమతి కృష్ణవేణి తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మరియు మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీ వనం వెంకట సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ పాల్గొన్నారుఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు జాతీయ రహదారిపై మరి గుంట జంక్షన్ నందు నిన్న జరిగిన డిక్సన్ కంపెనీకి వెళ్తున్న బస్సు ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

సమర్పించారు స్థానిక అమర ఆసుపత్రి నందు క్షతగాత్రులను రవాణా శాఖ అధికారులు వెళ్లి పరామర్శించడం పట్ల రవాణా శాఖ మంత్రి వారిని అభినందించారు

రహదారి ప్రమాదాలు అనునిత్యం జరగడం పట్ల రవాణా శాఖ మంత్రి ఆందోళన వ్యక్తం చేస్తూ రహదారి భద్రత సంబంధించిన అవగాహన సదస్సులు మరియు జిల్లాలోని అనేక కంపెనీల డ్రైవర్లకు ఎప్పటికప్పుడు రహదారి భద్రతా పైచైతన్యం తీసుకురావాలన్నారు రహదారి ప్రమాదాలు జరుగుతున్న జాతీయ రహదారిలో ఉన్న ముఖ్యమైన జంక్షనులను గుర్తించి ఆ స్థలాలలో ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి తగు నివేదికను రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రికి సమర్పిస్తానని రవాణా శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు ప్రాణం ఎంతో విలువైనదని రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా అధికారులు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారుప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు కల్వర్టులు అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారుపోలీసు రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు జాతీయ రహదారులపై అవసరం మేరకు వేగ నిరోధకాల సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు




## రాయచోటిలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం

రాయచోటి ఏప్రిల్ 23 మనం న్యూస్: పదవ తరగతి ఫలితాలు వెల్లడి కావడంతో ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ఏకైక సంస్థ చైతన్య విద్యాసంస్థలంటూ ప్రచారం చేపట్టిన పాఠశాల ఉపాధ్యాయ బృందంపట్టణంలో దాదాపు 20 బస్సులు పైగా పెట్టి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తూ పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తూ టపాసులు పేలుస్తూ నానా హంగామా సృష్టించిన చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయులు.చైతన్య విద్యాసంస్థలు ఉపాధ్యాయ బృందం చేపట్టిన ర్యాలీపై అసహనం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు

జాతీయ రహదారిపై వాహనాలను నిలిపివేసి బంగ్లా సర్కిల్లో బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో హంగామా సృష్టించిన ఉపాధ్యాయ బృందం అనుమతులు లేకుండా జాతీయ రహదారిపై గంటల తరబడి వాహనాలకు అంతరాయం కలిగిస్తూ చైతన్య విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం చేసిన తీరు పై మండిపడుతున్న వాహనదారులు పట్టణ ప్రజల

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య..

**ఉగ్రమూకల దుశ్చర్యను ఖండించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి ఏప్రిల్ 23 మనం న్యూస్

జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి విచారం వ్యక్తం చేశారు సామాన్యులను మిలట్రీ అధికారులను సైన్యాన్ని పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు అమాయక పౌరులపై ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని క్షమించరానిదని పేర్కొన్నారు మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

### డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ప్రపంచ పుస్తకం దినోత్సవం కార్యక్రమం

వేదురుకుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 23: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదురుకుప్పంలో అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం, అంతర్గత నాణ్యతా హామీ కణం ( ఐ క్యు ఏసి ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. అన్నపూర్ణ శారద మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా,వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రంథాలయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. సతీష్ కుమార్, కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ఆయన మాట్లాడుతూ పుస్తకాల ప్రాముఖ్యతను, గ్రంథాలయం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ పూడి వెంకటేశులి మాట్లాడుతూ పుస్తకాలు మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, వివిధ రకాల పుస్తకాలను చదవడానికి ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. విద్యార్థులు పుస్తకాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. పుస్తక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం మీద, డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు.




# పదో తరగతిలో ప్రభుత్వ బడులుదే హవా

**ఎర్రవారిపాలెంలో కోటకాడపల్లికి మూడే సేవిత 591,మోడల్ స్కూల్ లో జ్ఞానేశ్వర్ 587, ఉదయశ్రీ 582 మార్కులుతో టాపర్లు గా నిలిచిన వైనం**

**చిన్నగొట్టిగల్లు మండలంలో భాకారాపేట శ్రీ సాయిరాం విద్యార్థి సంతోష్ కుమార్ రెడ్డి 581, చిన్నగొట్టిగల్లుకు జాహ్నవి 578, భాకరాపేట గీతాంజలి స్కూల్ రెడ్డి చంద్రిక 575 మార్కులతో టాపర్లుగా నిలిచిన వైనం.**

**500 మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులతో మండలంలోనే భాకరాపేట గీతాంజలి హై స్కూల్ బెస్ట్ గా నిలిచిన వైనం.**





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 23 మనం న్యూస్: 2024-25 విద్యా సంవత్సరం ఏప్రిల్ 23 వ తేది బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు తమ హావను కొనసాగించాయి. ఎర్ర వారి పాలెంమండలంలో కోటకాడపల్లికి ప్రభుత్వ పాఠశాలకు చెందిన మూడే సేవిత 591 మార్కులతో మండలంతో పాటు జిల్లాలోనే ఫస్ట్ ర్యాంక్ ను సాధించింది. బుట్టవానికుంట తాండ కు చెందిన దొరస్వామి నాయక్ కుమార్తె అయిన మూడే సేవిత కు పాఠశాల యాజమాన్యం తమ అభినందనలు తెలిపారు. అలాగే మోడల్ స్కూల్ కు చెందిన జ్ఞానేశ్వర్ 587( సెకండ్ ర్యాంక్ ), ఉదయశ్రీ 582( థర్డ్ ర్యాంక్ )మార్కులతో టాపర్లుగా నిలిచారు. చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట శ్రీ సాయిరాం విద్యార్థి సంతోష్ కుమార్ రెడ్డి 581 మార్కులతో( ఫస్ట్ ర్యాంక్ ), చిన్నగొట్టిగల్లు జడ్పీహెచ్ఎస్ కు చెందిన జాహ్నవి 578 తో (సెకండ్ ర్యాంక్) భాకరాపేట గీతాంజలి స్కూల్ రెడ్డి చంద్రిక 575 తో ( థర్డ్ ర్యాంకు) మార్కులను సాధించారు.

అయితే 500 ల మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులతో భాకరాపేట గీతాంజలి హై స్కూల్ చి న్న గొ ట్టి గ ల్లు మండలంలోనే బెస్ట్ స్కూల్ గా నిలిచింది. వీరిలో, మండలంలో థర్డ్ ర్యాంక్ సాధించిన రెడ్డి చంద్రిక (575) రిత్విక శ్రీ సాయి (564 )యోగిశ్వర్ (552 )రిహాన్ (551) సుశ్రత్ (549) కావ్య (546 )లాస్య( 541) జితేంద్ర (540) సోనీ (521) పల్లవి (520) హర్షిని (514) నిఖిత (502) మార్కులను సాధించిన విద్యార్థులతో చిన్నగొట్టిగల్లు మండలంలోనే భాకరాపేట గీతాంజలి హై స్కూల్ బెస్ట్ స్కూల్ గా నిలిచింది.

కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో 100% ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ ఈ లక్ష్య సాధనకు కృషి చేసిన పాఠశాల యాజమాన్యానికి ఆయన తన ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# పాకాల లో వైసీపీ పార్టీకి భారీ షాక్

**వైసిపిని వీడి టిడిపిలో చేరిన వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, అనుచరులు.**

**వైసీపీ పాలనలో అరాచకాలు చూశా.... కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని చూశా : వైస్ ఎం.పి.పి చెన్నకేశవుల రెడ్డి.**





పాకాల :చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. బుధవారం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి వైసీపీని వీడి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నకేశవరెడ్డి తో పాటు తన అనుచరులు కూటమిప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే పులివర్తి నాన్ని చేస్తున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరామని ఆయన తెలిపారు. వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డికి టిడిపి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో అరాచకాలు చూశాను.... నేటి కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాం .... చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. వర్గ విభేదాలు విడనాడండి.... అభివృద్ధికి బాటలు వేయండి అని కేడర్ను కోరారు. పాకాల నుండి బైనపల్లి వరకు గల గ్రామాల్లో... గ్రామ గ్రామాన కర్పూర హారతులు, గజమాలలు,భారీ బాణాసంచాలతో స్వాగతం పలికిన కూటమి నాయకులు గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ... త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వ పాలన పై నమ్మకం, నా పై ప్రేమతో పార్టీలోకి వచ్చినందుకు చెన్నకేశవరెడ్డికి ఆయన అనుచర గణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, నంగా బాబు రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

# మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ







తిరుపతి నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ పంపిణీ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండకు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంటల లోపే చూసుకోవాలని, తప్పక బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మాంసాహారం తగ్గించి శాఖాహారం అధికంగా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు తో బాటు పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తలనొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వడదెబ్బతగలకుండా ఎండలకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేయవలసిన కార్యక్రమాలు తెలిపే కరపత్రాలు, గోడ పత్రికలు పంపిణీ చేశారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఎల్లవేళల అందుబాటులో ఉండేవిధంగా వారి మస్టర్ ఆఫీసులలో నిలువ చేసుకోమని ప్యాకెట్ సానిటరీ ఇన్స్పెక్టర్ లకు ఇచ్చారు. ప్రజలందరికీ త్రాగుటకు అందుబాటుగా అనేక కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని వాటిని వినియోగించుకోవాలని, వ్యాపార కూడళ్లలో షాపుల యజమానులు వినియోగ దారులకు ఎండ తగలకుండా చలువ పందిరి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మురళీ కృష్ణ, ఎంటమాలజిస్ట్ లావణ్య, కిరణ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్సిపి చిన్నగొట్టిగల్లు మండల కమిటీ నియామకం

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 23మనం న్యూస్: వైఎస్సార్సీపీ చిన్నగొట్టిగల్లు మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు మండల పార్టీ అధ్యక్షులుగా సింహాల మోహన్, ఉపాధ్యక్షులుగా శేఖర్నాయుడు, నరసింహులు, ప్రధాన కార్యదర్శులుగా టిల్లుకుమార్ రెడ్డి, దినేష్రెడ్డి, మునిచంద్ర, గిరి, ఎ.మణి, సెక్రటరీలుగా భయ్యారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మస్తాన్, షాబ్జాన్, చలపతి, ఎం.ఉమామహేశ్వర నియమితులయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షులుఃవైఎస్సార్సీపీ చిన్నగొట్టిగల్లు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దమరకనాథగుప్తా, నెల్లుట్లవారిపల్లి %-% టి.నరసింహారెడ్డి, జంగావాండ్లపల్లి %-% ఎం.విశ్వనాథరెడ్డి, భాకరాపేట %-% టి.రమణ, ఎగువూరు %-%క్రిష్టయ్య, టి.శెట్టివారిపల్లి %-% వై.రఘునాథ, కోటబైలు%-% హేమేంద్రరెడ్డి, చిట్టేచర్ల %-% సుభాస్కర్రెడ్డి, రంగన్నగారిగడ్డ %-% శివ, దీన్దార్లపల్లి %-% షాబాద్, దిగవూరు %-%ఓ.హరినాథరెడ్డి, తిప్పిరెడ్డిగారిపల్లి %-% కె.రఘునాథరెడ్డి, దేవరకొండ %-% సుధాకర్లను నియమిస్తూ పార్టీ ఆదేశాలను జారీ చేసింది.

అనుబంధ విభాగలకు అధ్యక్షులు వీరే...వైఎస్సార్సీపీ మండల యూత్ వింగ్%-% మునిరెడ్డి, మహిళా విభాగం%-% రుక్మణమ్మ, రైతు విభాగం %-% శ్రీధర్రెడ్డి, బీసీ సెల్%-% బాలసుబ్రమణ్యం, ఎస్సీ సెల్ %-% సుబ్బయ్య, ఎస్టీ సెల్ %-%నాగరాజ. మైనార్టీ సెల్ %-% బావాజీ, క్రిష్టియన్ మైనార్టీ సెల్ %-% రాజశేఖర్, స్టూడెంట్ వింగ్%-% హరి, పంచాయతీ రాజ్ వింగ్ %-% సాకిరి భూపాల్, ఆర్టిఐ వింగ్ %-% విజయకుమార్, వాలంటరీ వింగ్ %-% కిషోర్, వాణిజ్య విభాగం%-%మల్లిఖార్జునరెడ్డి, వైఎస్సార్టియుసి%-% పి.లోకేష్, అంగన్వాడీ వింగ్ %-% విమల, సాంస్కృతిక విభాగం %-% శివరామయ్య, సోషల్ మీడియా వింగ్ %-% వంశీ, దివ్యాంగుల విభాగం %-% ఖాదర్వల్లీ, పబ్లిసిటీ వింగ్ %-% గణేష్, వీవర్స్ వింగ్%-% సుబ్రమణ్యంలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాల మోహన్ మాట్లాడుతూ చిన్న గొట్టిగల్లు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.




## కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి పిరికి పందల చర్య

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్, ఏప్రిల్ 23 (మనం న్యూస్) కాశ్మీర్ సమీపంలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు దాడి జరపడం పిరికిపందల చర్యని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మూలం చంద్రమోహన్రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్రెడ్డి మాట్లాడుతూ సైనిక దుస్తులలో వచ్చిన ముష్కరులు మారణకాండకు దిగడం హేయమైన చర్య అన్నారు. పర్యాటకులపై తుపాకులు ఎక్కుపెట్టి దుర్మార్గంగా కాల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత సైన్యం ఉగ్రవాదులను ఏరివేయడానికి సన్నద్ధం కావాలని కోరారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ నిరసన కార్య క్రమంలో వైస్ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు హరికృష్ణారెడ్డి, జయకర్, వెంకటరమణ, కోటి, మన్నూరు శివ, రవి, రాజ, భారతి, అరుణ్, ప్రకాష్, హేమాద్రి, విజయలక్ష్మి, శశి, కుప్పిరెడ్డిగారి ప్రతాప్రెడ్డి, గురు స్వామిరెడ్డిలు పాల్గొన్నారు.

## పదిలో మెరిసినకుప్పం పబ్లిక్ స్కూల్ ఆణిముత్యాలు




కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్: కుప్పం పట్టణం సంబంధించిఈ రోజు విడుదల చేసినఎస్.ఎస్.సి - 2025 ఫలితాలలో కుప్పం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో, కుప్పం పట్టణంలో అగ్రగ్రామిమార్కులతో ఘనవిజయం సాధించారు. పికిరణ్ ,కుమార్ , అక్షర , కె రుచిత 550 పైన మార్కులు సాధించినవారు 18 మంది, 500 పైన మార్కులు సాధించినవారు 16 మంది.తెలుగులో ఒకరు, హిందిలో ఒకరు, గణితంలో ఇద్దరికి, సోషియల్ లో తొమ్మిది మంది 100 కి 100 మార్కులుసాధించారు. మిగతా విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు. ఇంతటి ఘన విజయానికి కారణమైనవిద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్ పర్సన్ శాంత నాగరాజ్ , బిసిఎన్ విద్యా సంస్థలసీఈఓ ఎన్. సాగర్ రాజ్ ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ప్రియ అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## 28 నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరం



కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్: గుడుపల్లి మండలం సంబంధించి గుడిపల్లి శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28వ తేది నుండి జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాలయాధికారి సుగుణమ్మ తెలిపారు. ఉచిత వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థిని, విద్యార్థులకు కథలు, ఆటలు పోటీలు, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లిష్, చెస్, క్యారమ్స్, క్విజ్ తదితర అంశాలపై నైపుణ్యం కలిగిన రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉగ్ర దాడిపై తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య ఖండన



శ్రీకాళహస్తి ఏప్రిల్ 23, మనం న్యూస్, జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. . బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఎం సుబ్బయ్య తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని శ్రీకాళహస్తి స్వామి జ్ఞాన ప్రసున్నాంబ వాళ్లను కోరుకున్నారు.

## ప్రథమ ద్వితీయ స్థానంలో పెద్ద కన్నలి జిల్లా పరిషత్ పాఠశాల.



తొట్టంబేడు ఏప్రిల్ 23 మనం న్యూస్, మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలోప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో ఎల్ జ్యోతిస్వర్ 582 మార్కులతో, ద్వితీయ స్థానంలో పి పూజిత 559 మార్కులతో నిలిచారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య, సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యా కుసుమం అక్షయ.



పీలేరు ఏప్రిల్ 23 మనం న్యూస్: పీలేరు మండలం కాకులారంపల్లి గ్రామపంచాయతీ చిత్తూరు జాతీయరహదారి సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు బాపూలే గురుకుల పాఠశాలలో మొత్తం 69 మంది విద్యార్థినులు 10 పరీక్షలు రాయిగా 68 మంది ఉత్తీర్ణత సాధించారు. అక్షయ అనే విద్యా కుసుమం 600 గాను 590 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాధారాణి మాట్లాడుతూ పాఠశాల క్రమశిక్షణ ఉపాధ్యాయురాలు నిరంతర బోధనచొరవ ప్రోత్సాహం విద్యార్థుల కృషి పట్టుదల వల్ల ఇంతటి విజయం సాధించామని ఇంతటి విజయం సాధించడానికి కారుకులైన ఉపాధ్యాయురాలకు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోతెలుగుఉపాధ్యాయురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి సేవలో కర్ణాటక చిత్ర నిర్మాత నవరసన్, హీరో చందన్ శెట్టి హీరోయిన్ అపూర్వ

తిరుచానూరు, ఏప్రిల్ 23 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులు పొందిన సూత్రధారి సినిమా బృందం. మే 9న కర్ణాటక అంతట సూత్రధారి కన్నడ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్ర నిర్మాత నవరసన్, హీరో చందన్ శెట్టి హీరోయిన్ అపూర్వ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడుతూ మా చిత్రం యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ ని కూడా ఆకర్షిస్తుందని అన్నారు. ఈ చిత్రం విజయవంతం కావాలని శ్రీవారి ఆశీస్సులతో పాటు శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులు కూడా పొందామని అన్నారు. ప్రేక్షకులందరూ సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా శ్రీ మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టమహా కుంభాభిషేకం.



పీలేరు ఏప్రిల్ 23 మనం న్యూస్: పీలేరు పట్టణం తిరుపతి జాతీయ రహదారి బండ్ల వంక లో బుధవారం శ్రీ మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మాకు అభిషేకం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులం శ్రీరాముని సేవకులం అనే పేరుతో ఆలయానికి విరాళాల రూపంలో సహకరించిన వారందరూ ముఖ్య అతిథులుగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పివి రమణ కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టుచీరతాళి బొట్టు సాంప్రదాయ బద్ధంగా సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు అతిధులకు శాలువాలతో సన్మానించారు. సాయంత్రం అమ్మవారు ప్రత్యేకంగా అలంకరించిన రథంలో పట్టణ పురవీధులలో డప్పు మంగళ వాయిద్యాలు కోలాటాలు చెక్కభజనలు పిల్లనుగ్రోలు మధ్య ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పివి రమణ మాట్లాడుతూ అసాధ్యం అనుకున్న ఆలయ నిర్మాణం సుసాధ్యం చేసిన మాతమ్మ తల్లికి భక్తుల ద్వారా విరాళాల రూపంలో ఆలయ నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి హిందూ బంధువులు శ్రీరాములు సేవకులం ద్వారా సహకారం అందింపజేసిన అమ్మవారికి జన్మతః రుణపడి ఉంటామని అన్నారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఆలయ కమిటీ సభ్యులు.

## స్కూల్ మొదటి స్థానం సాధించిన వర్షా



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 23: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం సదుం పంచాయతీ పరిధిలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవతారగతి 119 పరీక్షలు వ్రాయగా 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకుమార్ రెడ్డి స్థానిక విలేకరులకు తెలిపారు అంతేకాకుండా వీరిలో పాత కరెంట్ ఆఫిస్ కు చెందిన భాస్కర్ కుమార్తె కి. జీవన్ వర్షా 565 మార్కులు సాదించి పాఠశాల మొదటి స్థానంనిలిసిందాన్నారు సైదు సాబ్ 562,రెండవ స్థానం సోఫియా అజమ్ 527 మూడవ స్థానం ఉత్తీర్ణత సాధిచినట్లు వివరించారు పాఠశాల తరుపన వారిని అభినంధిచినట్లు తెలిపారు.

## జడ్పీ హైస్కూల్లో మండల టాపర్‌గా నిలిచిన బి విష్ణు.581 మార్కులు..



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 23 (మనం న్యూస్).. బుధవారం ప్రకటించిన పదోవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ పురం జడ్పీ హైస్కూల్ లోని కోలాంగుంట గ్రామానికి చెందిన బి నరసింహులు కుమారుడు బి విష్ణు 600 మార్కులు గాను 581 తో మండల టాపర్ గా నిలిచారు. 49 కొత్తపల్లి మెట్ట జడ్పీ హైస్కూల్ నందు నవ్య శ్రీ 571, మార్కులు సాధించారు హరి శంకర్ నాయుడు 569 తృతీయ ర్యాంకు సాధించారు ఎస్ఆర్ పురం జడ్పీ హైస్కూల్ ప్రతిభా చాటిన ఈ విద్యార్థికి హెడ్మాస్టర్ , ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు బంధువులు గ్రామస్తులు వారిని అభినందించారు....

## ఫించన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



శాంతిపురం మండలం ఏప్రిల్ 23 వనం న్యూస్: మండలంలోని విద్య మరియు సంక్షేమ సహాయకులతో ఫించను పంపిణీ మరియు కొత్త ఫించన్ల మంజూరుపై ఎంపీడీవో ఎ.పి.ఆర్ కుమార్ మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిచే ప్రతి నెల ప్రతిష్టాత్మకంగా 1 వ తేది ఫించను పంపిణీ కార్యక్రమం జరుగుచున్నది. ఫించను పంపిణీ కార్యక్రమంలో సుమారు 185 మంది సచివాలయ సిబ్బంది, ఆషా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లు, వెలుగు సంఘాల లీడర్లు పాల్గొని ఫించను పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఫించను పంపిణీలో కొందరు సిబ్బంది మరియు బయట వ్యక్తులు ఫించనుదారుల నుండి ఫించను పంపిణీ సమయంలో నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై విచారణ జరిపి వాస్తవమని తేలితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ఈ విషయమై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎంపీడీవో, పథక సంచాలకులు, కడ, కుప్పం మరియు జిల్లా కలెక్టరు, చిత్తూరు మరియు టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలిపారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఏ కొత్తకోట విద్యార్థుల ప్రతిభ.



చౌడేపల్లి ఏప్రిల్ 23 మనం న్యూస్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ఏ కొత్తకోట పాఠశాల టాప్ గా నిలిచింది మండలంలో తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేటు పాఠశాల ఉండగా ఏ కొత్తకోట ఉన్నత పాఠశాల 83.3% ఉత్తీర్ణత సాధించగా చౌడేపల్లి ఉన్నత పాఠశాల అత్యల్పంగా 32 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించింది ఏ కొత్తకోట ఉన్నత పాఠశాల విద్యార్థిని లిఖిత 580 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది అదేవిధంగా చౌడేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన భవ్య శ్రీ భువనేశ్వరి లు 579 మార్కులు సాధించి రెండవ ద్వితీయ స్థానంలో ఉన్నారు వీరితోపాటు పుది పట్ల కు చెందిన జస్మిత 577 మార్కులు సాధించింది మండల టాపర్లకు ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్థానికులు అభినందనలు తెలిపారు...

### స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో

## వర్చువల్ పద్ధతిలో అతిధి ఉపన్యాసం



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో ఫిజియో సరళీకృత పరిశోధన సేవ "%ఖ్రష్ట్రంఆశీ ంఆఎజూశ్రీఅటఅవఎ తీవంఖుతీఎష్ట్ర ఎవతీజ-అఎవ%" అనే అంశంపై 23.04.2025వ తేది బుధవారం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు వర్చువల్ పద్ధతిలో అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి వర్చువల్ గా హాజరైన మహారాష్ట్ర నుండి ఎం.పి.టి. స్పోర్ట్స్, ఫౌండర్ ఆఫ్ ఫిజియోసిప్లిఫైడ్ డా? శు భంకర్ మహేష్ వావల్ మాట్లాడుతూ.. ఫిజియో సింప్లిఫైడ్ అనేది ఫిజియోథెరఫీ మరియు రీసెర్చ్ తో సంబంధిత సేవలను అందించే సంస్థ. ఇది ఫిజియోథెరపీ నాలెడ్జ్, కోర్సులు, వెబినార్లు మరియు ఇతర వనరుల వంటి సేవలను అందిస్తుందని తెలిపారు. ఫిజియో సింప్లిఫైడ్ అనేది రీసెర్చ్ ను సులభతరం చేయడానికి మరియు రీసెర్చ్ ను ప్రారంభించడంలో సహాయపడే సేవలను అందిస్తుందని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.

మహారాష్ట్ర ఎం.పి.టి. బయోమెకానిక్స్, డాఎఎ గాయత్రి సురేష్ గారు మాట్లాడుతూ... ఫిజియోథెరపీలో సరళీకృత పరిశోధన సేవలు అందుబాటులో వున్న పరిశోధన వనరులు మరియు వైద్యులకు మద్దతును అందిస్తాయని, సంక్లిష్ట ఫలితాలను ఆచరణాత్మక క్లినికల్ అప్లికేషన్లుగా అనువదించడంపై దృష్టి సారిస్తాయని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారుఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా? మాధవి గారు మాట్లాడుతూ... గాయం తీవ్రత, చికిత్సకు అనుగుణంగా ఉండటం మొదలైనవి చికిత్స ఫలితాలను ప్రభావితం చేస్తుందో లేదో పరిశోధకులు నిర్ణయిస్తారన్నారు. డా? మరియానా వింగుడ చేసిన ఈ పరిశోధన సమీక్ష, వెన్నుపూస కుదింపు పగుళ్లు ఉన్న పేషంట్లలో పనితీరుపై ముందస్తు పునరావాసాన్ని అంచనా వేసిన రెట్రో స్పెక్టివ్ కోహెూర్ట్ అధ్యయనాన్ని ఉదాహరణలుగా చెప్పవచ్చునన్నారుప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా? వి. శ్రీ కుమారి గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీజ గ్రామస్థాయి పాల సేకరణ పై అవగాహన కార్యక్రమం






శాంతిపురం మండలం ఏప్రిల్ 23 మనం న్యూస్: స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో బుధవారం శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్,జైకా ప్రాజెక్ట్ సహకారంతో వి.సి.జి/ఎం.ఆర్.జి మహిళా సభ్యుల శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఏ.రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ శాంతిపురం మండలంలో పాల సీతలీకరణ ప్రాంతం ఏరియా లో శ్రీజ గ్రామస్థాయి మహిళా వి.సి.జి మరియు ఎం.ఆర్.జి సభ్యుల విధులు,బాధ్యతలను వీ.సీ.జీలను గ్రామస్థాయిలో ప్రతి ఏడు మందిలో ఒకరిని కనీసం ముగ్గురు లేదా ఏడు మందిని గ్రామస్థాయి పాల సేకరణ కేంద్రాన్ని బట్టి ఎన్నుకోవడం జరుగుతుంది అలాగే వీరికి చదవడం,రాయడం,శ్రీజ గ్రామస్థాయి పాల సేకరణ కేంద్రంలో క్రమం తప్పకుండా ఎక్కువ రోజులు పాలు సరఫరా చేస్తున్న మహిళ సభ్యులను ఎన్నుకుంటారు,వీరికి పదవీకాలం రెండు సంవత్సరాలు గాను ఉంటుంది మరియు వీరిలో ఏం.ఆర్.జి సభ్యురాలని కనీసం ఏడవ తరగతి పైన చదువుకున్న మహిళ పాల సరఫరా సభ్యురాలని మండల స్థాయిలో జరుగు శిక్షణ కార్యక్రమాల కొరకు ఎన్నిక అవ్వటం జరుగుతుంది వీరికి పదవీకాలం ఒక సంవత్సరం గాను ఉంటుంది,ఇలా ప్రతిసంవత్సరం సభ్యులు ఎన్నిక కొత్త వారిని ఎన్నుకోవడం ఉంటుందని మరియు పాల నాణ్యత పెరుగుదల కోసం ఆవులకు నాణ్యమైన శ్రీజ క్యాటిల్ ఫీడ్ మరియు మినరల్ మిక్చర్ వాడాలని తెలిపారు.అనంతరం శ్రీజ డైరీ ఏ.పి.ఎం డి ఆర్ డి ఏ వెలుగు డైలీ ఏపిఎం పార్వతమ్మ మరియు జనరల్ ఏ.పి.ఎం శ్రీనివాసులు, మాట్లాడుతూ రైతులకు నాణ్యత గల పాల ఆధారంగా మంచి ధర ఇవ్వడానికి శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ అందిస్తుందని అలాగే మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. అలాగే ఏరియా పి.ఐ.బి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీజ మహిళా వి.సి.జి/ ఎం.ఆర్.జి సభ్యులు శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కి మరియు గ్రామస్థాయి శ్రీజ మహిళా పాల సరఫరా సభ్యులకు ఒక వారధిలాంటి వారని మరియు ప్రతి విషయాన్ని సభ్యుల వరకు చేర్చడం మరియు వారి సమస్యలను శ్రీజ డైరీ సిబ్బంది వరకు తీసుకు రావలసిన బాధ్యతలను చెప్పటం జరిగింది శ్రీజ మహిళా వి.సి.జి/ఎం.ఆర్.జి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జైకె సంస్థ సహకారంతో శ్రీజ డైరీ వారు శ్రీజ బ్యాగ్,మిల్టన్ వాటర్ బాటిల్,ఆవుల పొదువాపు నివారణ కొరకు సాఫ్ కిట్,స్ప్రే గన్ మరియు ట్రైసోడియం సిట్రేట్స్ నీ ఉచితంగా ఇవ్వడం జరిగింది అలాగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మరియు జైకా సంస్థ సంతోషంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా సూపర్వైజర్ రంజిత్ రెడ్డి మరియు పాలమిత్రలు పాల్గొన్నారు.

## అధునాతన వైద్య సాంకేతికతకు శ్రీకారం

### అపోలో అరగొండలో యూరో లేజర్ ను ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్.







బంగారుపాలెం తవణంపల్లి ఏప్రిల్ 23. మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం తవణంపల్లి మండలం బుధవారం అరగొండ అపోలో హాస్పిటల్ నందు ఆదనాతన వైద్య సాంకేతికకు యూరో లేజర్ అపోలో యాజమాన్యం డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి వారి నేతృత్వంలో గ్రామీణ ఆరోగ్య సేవలో కొత్త అధ్యాయం శ్రీకారం చుట్టింది. ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించారు. అధునాతన వైద్య సేవలలో మరో మెట్టుపైకి అపోలో హాస్పిటల్ నూతనంగా ప్రారంభించిన యూరో లేజర్ సాంకేతికతతో, యూరోలాజీ చికిత్సల ప్రపంచంలో మైలురాయి వేస్తోంది. ఈ కార్యక్రమానికి వైద్య నిపుణులు, ప్రముఖులు, స్థానిక ప్రజలు హాజరై ఈ సాంకేతిక విజ్ఞానాన్ని స్వాగతించారు. త్వరితగతిన కోలుకోగలిగే, తక్కువ బాధతో ఉండే ఈ చికిత్సలు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకే అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ

కిడ్నీ రాళ్ళు, మూత్ర సంబంధిత రుగ్మతలకు ఇది ఒక శ్రేష్టమైన పరిష్కారమని అపోలో హాస్పిటల్ అరగొండ మరోసారి ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శిగా నిలుస్తోందని తెలిపారు. పేదవారికి ఏ కష్టం వచ్చినా చెన్నైకు మరో ప్రాంతానికి వెళ్లకుండా అపోలో హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో వైద్యం అందిస్తుందని తెలిపారు. అరగొండ అపోలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అత్యవసర చికిత్స వరకు పేదవారికి మొదటి స్థానం కల్పిస్తామని తెలిపారు. డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్నపిల్లలు వైద్యం డెలివరీ వంటి కేసులు కు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తామని, త్వరలో జనరల్ సర్జరీ కి సంబంధించిన వైద్యం కూడా రెండు నెలల్లో వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. ఆధునీకరణ పద్ధతితో కిడ్నీ సంబంధిత వ్యాధులను టెక్నాలజీతో చిన్నపాటి ఆపరేషన్ లేకుండా, సిజరింగ్ వాడకుండా వైద్యం అందిస్తామని తెలిపారు. 50 లక్షల రూపాయల వ్యయంతో యూజర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. న్యూరో సర్జరీ తొందరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు తిరుపతి వేలూరు వెళ్లకుండా అరగొండ అపోలో హాస్పిటల్ లో రోగుల కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఆరోగ్యశ్రీ కార్డులు ఇందులో వర్తింపచేస్తాయని మీడియా మిత్రులు తన కార్డు చూపిస్తే వారికి తగిన సదుపాయాలు కల్పిస్తామని జనరల్ మేనేజర్ తెలియజేశారు. యూరాలజిస్ట్ డాక్టర్ వినోద్ మాట్లాడుతూ యూరో లేజర్ ట్రీట్మెంట్ కు 15000 నుంచి 75 వేల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా చేయబడునని డాక్టర్ వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యూరాలజీ నిపుణుడు డాక్టర్ హెచ్ ఎస్ శంకర్ సాంకేతికథపై వివరాలు అందించారు. వారి నైపుణ్యంతో ఈ లేజర్ చికిత్స ఇప్పుడు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించనుందని తెలియజేశారు. అపోలో అరగొండ యూరో లేజర్ ట్రీట్మెంట్ ద్వారా లేజర్ కిరణాలను కిడ్నీలోనికి పంపి కిడ్నీలో ఉన్న రాళ్లను చిన్నచిన్నగా పొడిచేసి బయటకు తీస్తామని తెలిపారు. ఈ ఆపరేషన్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఎంప్లాయిస్ హెల్త్ స్క్రీన్ కార్డు ద్వారా చేసుకునే అవకాశం ఉన్నదని డాక్టర్ వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి కమురుద్దీన్ టిడిపి నాయకులు వెంకటేష్ చౌదరి ధనంజయ నాయుడు అపోలో హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పది పరీక్షలలో మండలంలో చెంబకూరు బాలికలదేపై చేయి



రామసముద్రం, ఎప్రిల్ 23 మనం న్యూస్పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండలస్థాయిలో బాలికలదే పైచేయి అయింది. మండలంలోని చంబకూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కీర్తన 590మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. రెండవస్థానం ఆర్ భువనేశ్వరి 578 మార్కులతో,అలాగేఏ పి మోడల్ విద్యార్థిని మేఘన 573, అనుష్క 572 చెంబకూరు మార్కులతో మూడవ స్థానం నిలిచారు. అలాగే మండలంలోని అరికెల జెడ్పీ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలవగా 94శాతం తో ఏ పి మోడల్ రెండవ స్థానం, 91శాతం తో కే జి బి వి మూడవ స్థానం లో నిలిచింది. చంబకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కీర్తన 590 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించడం పట్ల కీర్తన తల్లి తండ్రులు, ఏం ఈ ఓ హేమలత,చంబకురు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విష్ణుప్రియ,ఉపాధ్యాయ బృందం, చంబకూరు గ్రామ ప్రజలుసంతొషం వ్యక్తం చేస్తూ కీర్తనను అభినందించారు.

## చింతపర్తి హైస్కూల్ ఫస్ట్ షేక్ షిహానా



వాల్మీకిపురం న్యూస్ : వాల్మీకిపురం మండలం చింతపర్తి హైస్కూల్ నందు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ షిహానా బుధవారం అందిన ఫలితాల ఆధారంగా 600 మార్కులుకుగాను 568 మార్కులు సంపాదించి స్కూల్ టాపర్ గా నిలిచింది. వాల్మీకిపురం మండలం స్థాయిలో 3 వ స్థానంలో ఉండటం విశేషం. షేక్ షిహానా ఒక మాములు మధ్యతరగతికి చెందిన రాపూరు డిపో లో కండక్టర్ గా పనిచేస్తున్న చింతపర్తి వాసి షేక్ నృహ్మత్ బాషా కూతురు. తండ్రిలాగే తనూ 10 వ తరగతిలో స్కూల్ టాపర్ కావడం కుటుంబ సభ్యులు సంతోషాన్నిచ్చిందని తెలియజేసారు. హైస్కూల్ హెడమాస్టర్ రెడ్డెప్ప రెడ్డి, స్కూల్ చైర్మన్ కాకర్ల మహేష్, మరియు అధ్యాపక బృందం షేక్ షిహానా ను స్వీట్స్ పంచి తమ ఆనందాన్ని వెళ్ళిబుచ్చారు. పాపకి తమ ఆశీర్వచనాల్ని ఇచ్చి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ హెడమాస్టర్ రెడ్డెప్ప రెడ్డి, స్కూల్ చైర్మన్ కాకర్ల మహేష్ మరియు అధ్యాపక బృందం హాజరయ్యారు.

## పిఠాపురంలో ధళితులన్ను గ్రామ బహిష్కరణ చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



రాష్ట్రంలో మాల మాదిగల పై జరుగుతున్న దాడులను ప్రభుత్వానికి కనపడవా గ్రామ బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతాం మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనంమదనపల్లి, ఏప్రిల్ 23,మనం న్యూస్. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేను ఉంటానాని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన నియోజవర్గం లోని పిఠాపురం లో దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే స్పందించక పోవడం శోచనీయమని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమాల సుదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి పట్టణం స్థానిక గాంధీ రోడ్ లోని మాల మహానాడు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యమాల సుదర్శన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారులకి ఎన్డీఏ ప్రభుత్వంలో వచ్చినప్పటి నుంచి మాల మాదిగలపై దాడులు జరుగుతూనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,హెూమ్ మినిస్టర్ అనిత నిమ్మకి నిరెత్తినట్టుగా వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాధినిద్యం వహిస్తున్న పిఠాపురం లో వలన మాల కులానికి చెందిన వ్యక్తి మృతి చెందితే ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని స్థానికులు ఉద్యమిస్తే కన్నెర్ర చేసిన కాపులు మాలపల్లి ను మొత్తంగా సాంఘిక బహిష్కరణ చేయడం జరిగిందన్నారు. పిఠాపురంలో దళితులను గ్రామ బహిష్కరిస్తే దళితుల వర్గాలకు చెందిన సాంఘిక సంక్షేమ మంత్రి, హెూం మంత్రి లు కాపులకు కమ్ము కాస్తున్నారే తప్ప దళితులకు న్యాయం చేయడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాల మాదిగల పై జరుగుతున్న దాడులు జరుగుతున్న కలెక్టర్లు పోలీసులతాధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణం మన్నారు. దళితులను గ్రామ బహిష్కరణ, అన్నమయ్య జిల్లా రాజంపేట లో మాదిగలపై జరిగిన సంఘటనలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమాల చంద్రయ్య,గుండా మనోహర్,మల్లెల మోహన్,గంగరాజు, ప్రశాంత్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## స్వయంభేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సోమల ఏప్రిల్ 23 మనం న్యూస్: సోమల నడి ఓడ్డున వెలసిన పార్వతీ దేవి సమేత స్వయంబేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో కలశ పూజలు, గణపతి హోమం నిర్వహించారు. ధ్వజారోహణం నిర్వహించారు. అలాగే 24 25 26 28 30 తేదీలలో ప్రతిరోజు ఉదయం అభిషేకం మరియు తీర్థప్రసాదాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే రాత్రివేళ పుష్ప పల్లకిలో ఉభయదారుల ఆధ్వర్యంలో పార్వతి దేవి సమేత స్వయంబేశ్వర స్వామిని ఊరేగించడం జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ రాత్రి కల్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే 29వ తేదీ మంగళవారం రథోత్సవం 1వ తేదీ వసంతోత్సవం అలాగే ధ్వజారోహణం ఉంటుందని ధర్మకర్త బీవీ సోమశేఖర రాయల్ గ్రామస్తులు నిర్వాహకులు తెలిపారు.





## శివ రామయ్యకు ఘన సన్మానం

సోమల ఏప్రిల్ 23 మనం న్యూస్ : సోమల మండలంలోని గట్టు వారి పల్లె ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం శివరామయ్య బుధవారం ఉద్యోగ విరమణ చేశాడు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు బంధుమిత్రులు విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 కేశవరెడ్డి ఎంఈఓ 2 శివ రత్నమ్మ హాజరయ్యారు.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నవయుగ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ చింతా శ్రీధర్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకున్నారు.

## కాశ్మీర్ లోఉగ్రవాదుల దాడి



## పిరికిపందల చర్య: కె.వెంకట ముని..!

చంద్రగిరి, ఏప్రిల్ 23 మనం న్యూస్: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడినిభారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట మునిపేర్కొన్నారు.బుధవారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకట ముని మాట్లాడుతూఅమాయక పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగాఅభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదని తెలిపారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్, దొరస్వామి, మురళి రెడ్డి, శంకర్ , టి. ఏ. ప్రసాద్, ఇందు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి మండలంలో పది ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత.



కలికిరి ఏప్రిల్ 23 మనం న్యూస్ :బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో కలికిరి మండలం లో 75 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కరీముల్లా పేర్కొన్నారు. 511 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా.. 382 మంది ఉత్తీర్ణత సాధించి 129 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు. అందులో 81 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించగా.. 67 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గడీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ మరియు అక్షర పబ్లిక్ స్కూల్ లు సంయుక్తంగా 97 శాతం ఉత్తీర్ణత తో ద్వితీయ స్థానంలో నిలిచాయని తెలిపారు. సుజిత్ విద్యాలయం 95 శాతం ఉత్తీర్ణత తో తృతీయ స్థానం దక్కించుకోగా.. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 90 శాతం ఉత్తీర్ణత తో నాలుగవ స్థానంలో నిలిచిందని తెలిపారు. 37 శాతం ఉత్తీర్ణత తో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చిట్ట చివరి స్థానంలో నిలిచిందని తెలిపారు. అక్షర ఇంగ్లీషు మీడియం పబ్లిక్ స్కూల్ విద్యార్థి జీ. జీవన్ కుమార్ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి కలికిరి మండలంలో మొదటి స్థానం లో నిలవగా..587 మార్కులతో కే. గోవర్ధన్ రెడ్డి ద్వితీయ స్థానం, 583 మార్కులతో ఏ. లక్ష్మీప్రియ తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు.

## పెహల్గాం ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన జనసేన నాయకులు.




బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 23,మనం న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల తో మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం బుచ్చినాయుడు కండ్రిగ ప్రధాన రహదారి పై జనసేన నాయకులు కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు భాషా, బీజేపీ మండల అధ్యక్షులు బాబురెడ్డి, కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షులు దామా ఆనంద్, ఉపాధ్యక్షులు మురళి, హరి, వేలు, వంశీ, వెంకటసాయి, దినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ముళ్లపూడి సెంటర్లో పల్లె నిద్ర.

శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 23, మనం న్యూస్. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు పంచాయతీ, ముళ్ళపూడి ఎస్టీ సెంటర్ లో బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. రూరల్ సీఐ రావినాయక్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మునిరాజా, కానిస్టేబుల్ పెంచల కుమారులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జాతక కథలు, బాలల నీతి కథలు, పంచతంత్ర కథలు చెప్పి వారికి పుస్తకాలను అందజేశారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తుల్ని అడిగి తెలుసుకున్నారు.

## కారణి మిట్ట పాఠశాల్ల అభివృద్ధికి తోడ్పడతా- టిచర్ మేఘనాథ్..

**తల్లిదండ్రులు పిల్లలని ప్రతిరోజు స్కూలుకు పంపండి -ఎంఈఓ లు రవి నాయుడు, సుబ్రహ్మణ్యం.**

బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 23, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణిమిట్ట గ్రామ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి సరస్వతి పూజను నిర్వహించారు. పూజ అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత వరదయ్యపాలెం జడ్పీహెచ్ఎస్ ఫిజిక్స్ టీచర్ కందేరి మేఘనాథ్ ప్రతి తరగతి నుండి మెరుగైన విద్యార్థులను ఎంపిక చేసి వాళ్లకి ఎంఈఓ1 రవీంద్ర నాయుడు, ఎంఈఓ 2 ముని సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు, అలాగే మెరుగైన అటెండెన్స్ కలిగిన విద్యార్థులకు కూడా బహుమతులను, ఐదవ తరగతి చదువుతున్న మొత్తం 21 మంది పిల్లలకు ప్యాడ్లు బహుమతిగా ఇచ్చారు.ఈ సందర్భంగా మేఘనాథ్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు చక్కగా బడికి వచ్చి చదువుకోవాలని ప్రభుత్వం వారికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరుచుకోవాల ని,పిల్లలు 5వ తరగతి వరకు చదివి బడి మానేస్తున్నారు అలా కాకుండా పిల్లలందరూ ఉన్నత చదువులు చదివించేలాగా చూడాలని పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఇకనుంచి ప్రతి సంవత్సరం ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తానని, పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసి పాఠశాలకి ఏ అవసరం ఉన్న చేయడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారణి మిట్ట సర్పంచ్ శ్రీ కందేరి పద్మ మునికృష్ణమనాయుడు, కార్తీక్ నాయుడు, మండల ఐటీడీపీ అధ్యక్షుడు రమేష్, పాఠశాల చైర్మన్ మహేష్,హరిబాబు, భాస్కర్, మరియు తల్లిదండ్రులు గ్రామస్తులు, మరియు ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు...

## పహల్గాం దాడిపై నిరసన



## కార్యక్రమంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి ఏప్రిల్ 23, మనం న్యూస్, పహల్గాం దాడి ఘటనపై నిరసన తెలియజేస్తూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి లో సామాన్య ప్రజలు చనిపోవడం, మరికొంత మంది గాయపడటం యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని, గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని. ఇటువంటి తీవ్రవాద దుశ్చర్య పిరికిపందచర్య అని అమాయకుల ప్రాణాలను బలి కొన్నారని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా నిలబడాలని అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, వెంకటరత్నం ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, నాగరాజు,మహేష్, చిరంజీవి,అరుణ్, బద్రి తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి యం థామస్....



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 23 (మనం న్యూస్).. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.యం. థామస్ నియోజకవర్గ పర్యటన పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో కొల్లాగుంట జంక్షన్ నందు కార్వేటినగరం నుండి పల్లిపట్టు వైపు వెళ్తున్న టాటా ఏసీ బోల్తా పడడంతో వెంటనే కారు ఆపి క్షతగాత్రులను, వాహన డ్రైవర్ ను పరామర్శించి మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. లగేజ్ ఆటో మరియు ప్యాసింజర్ ఆటో డ్రైవర్లను ఓవర్ లోడ్ లేకుండా ప్రయాణాలు చేయవలసిందిగా సూచనలు జారీచేశారు. ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ , కూటమి నాయకులు కార్యకర్తలు ప్రతిదారులు పాల్గొన్నారు..




## కుప్పం డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులకు ఉద్యోగాలు

కుప్పం ఏప్రిల్ 23 మనం న్యూస్: కుప్పం డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆల్ .డి.జి టెక్ సంస్థ వారు ప్రాంగణఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో బి.కాం,బి.బి.ఎ, బిఎస్సీ విభాగాలకు చెందిన పలువురువిద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో గ్రూప్ డిస్కషన్, వ్యక్తిత్వ పరిక్ష, హెచ్ ఆర్ అనే రౌండ్ అనేమూడు విడతల్లో విద్యార్థులు ఎంపిక జరిగిందిఈ అన్ని ప్రక్రియలో విజయం సాధించి తొమ్మిదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, ప్లేస్ మెంట్ ఆఫీసర్ యం. పార్థిబన్మరియు సంస్థ ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్ పర్సన్ శాంత నాగరాజ్ , వైస్ చైర్మెన్ సాగరాజ్ మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగాఅభినందించారు.

## పహల్గామ్ ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య

**హజ్ కమిటి సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు**



మదనపల్లి, ఏప్రిల్ 23,మనం న్యూస్ : అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య మానవత్వానికి మచ్చ అని, మతం పేరు అడిగి అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యను రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఖండించారు. ఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పఠాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండ దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎంజీఎం స్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం 100% కి 100% శాతం ఉత్తీర్ణత సాధించారు.




శ్రీకాళహస్తి ఏప్రిల్ 23, మనం న్యూస్, పట్టణంలోని ఎంజీఎం స్కూల్ నందు నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంజీఎం స్కూల్ విద్యార్థులు. చరిత దేవి 582/600 కి, హెమీనా569/600 కి, జి సంధ్య 567/600 యు.కరిష్మా కుమారి 567/600 కి, అభిషేక్ రాజ్ 562/600అంతేకాకుండా మా ఎంజీఎం విద్యార్థులు 500 పై గా 31 మంది విద్యార్థులు మార్కులు సాధించడం గమనార్హం.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం విద్యాసంస్థలు అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంజీఎం విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు.అంతేకాకుండా విద్యార్థిని, విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు ఎంజీఎం విద్యాసంస్థలకు మంచి పేరు ఉందనీ మా పిల్లలు ను ఉన్నతమైన విద్యావంతులుగా ఎంతో కృషి చేసింది అని ఈ కార్యక్రమం ద్వారా ఎంజీఎం యాజమాన్యానికి మరియు ఉపాధ్యాయ,ఉపాధ్యాయయేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మరియు ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో 85.2శాతం ఉత్తీర్ణత



రామచంద్రాపురం :పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్సిపురంలో 9 ప్రభుత్వ పాఠశాలలో 85.2 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు జయవేలు తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 213 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కే కే వి పురం ఉన్నత పాఠశాల నాగూర్ కాలనీకి చెందిన షహనాజ్ 570 మార్కులతో ప్రథమ స్థానం, కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల పీవీ పురానికి చెందిన హరి ప్రసాద్ రెడ్డి 566 మార్కులతో ద్వితీయ స్థానం, అలాగే కేకేవీ పురం ఉన్నత పాఠశాల వడ్డిపల్లెకు చెందిన రిషిత 557 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. కేకేపురం ఉన్నత పాఠశాల 96% కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల 92% తో మొదటి రెండు స్థానాలు సాధించాయి. కమ్మ కండ్రిగ ఉన్నత పాఠశాల 68% తో చివరి స్థానంలో నిలిచింది. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## చంద్రగిరిలో పది పరీక్షల్లో 69.1శాతం ఉత్తీర్ణత




చంద్రగిరి: చంద్రగిరి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 69.1 శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లు లలిత కుమారి, భాస్కరయ్య లు తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలలో 431 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 298మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఏ రంగంపేట ఉన్నత పాఠశాలలోని ఏ సంప్రీత్ 585 మార్కులతో ప్రథమ స్థానం, జి లహరి 578 మార్కులతో ద్వితీయ స్థానం, చంద్రగిరి లోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పి లోకేశ్వరి 576 మార్కులతో తృతీయ స్థానంలో నిలచినట్లు విద్యాశాఖ అధికారులు వివరించారు. తొండవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 56.3, ఐతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 54.2, కొటాల ,కొంగర వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించి మొదట స్థానంలో నిలచాయి. నరసింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 73.1% పనపాకం 96.2,% శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల ( చంద్రగిరి)71.7 %. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చంద్రగిరి52.5%, ఏ రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80.0% ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు, పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## “టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు భౌతికకాయానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళి..

**“టిడిపి జెండా కప్పి స్వయంగా పాడే మోసిన ఎమ్మెల్యే.. “**

**“ధనుంజయ నాయుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం..”**

**“టిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోవడం భాధాకరం..”**

పూతలపట్టు నియోజకవర్గం : రోడ్డు ప్రమాదంలో టీడీపీ మాజీ వైస్ ఎంపిపి ధనుంజయ నాయుడు మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న “పూతలపట్టు శాసనసభ్యులు %ణతీ.నాతీఱ ఖుశ్రీఱనఱతీఱ వీబతీఖుశ్రీఱవీశీష్ట్రుఅ% గారు, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్.రాజన్ గారు, మరియు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు గారు ఐరాల మండలం, నాంపల్లె గ్రామానికి చేరుకుని ధనుంజయ నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. భాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. అనంతరం ధనుంజయ భౌతికకాయానికి గౌరవంగా తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. అనంతరం ధనుంజయ నాయుడు అంతిమ యాత్రలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ గారు స్వయంగా పాడేను మోసారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజా సేవలు చిరస్మరణీయం” అని అన్నారు. ధనుంజయ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉగ్రదాడి పిరికిపంద చర్య -ఉగ్రదాడిని ఖండించిన మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్



మదనపల్లి, ఏప్రిల్ 23,మనం న్యూస్: జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు తెగబడడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఖండించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన పర్యాటకులపై కాల్పులు జరపడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు సుమారు 30 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందన్నారు. ఈ దారుణమైన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి నీచమైన చర్యలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని అన్నారు. ఉగ్రవాద మూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి, వారికి యావత్ భారతదేశం అండగా ఉంటుందని అయన తెలిపారు.

## అనునిత్యం ప్రజాసేవలో ఆయుష్మాన్ క్లినిక్



గుడిపాల ఏప్రిల్ 23 మనం న్యూస్ మండలంలోని వసంతాపురం సచివాలయంలో వసంతపురం సర్పంచ్ రజినీకాంత్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ క్లినిక్ వారు రక్త పరీక్షలు నిర్వహించారు. జీజయం ట్రస్ట్ అధినేత చెన్నకేశవులు కూడా రక్త పరీక్ష చేయించు కున్నారు. ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలువచ్చినా ఆయుష్మాన్ క్లినిక్ ద్వారా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆయుష్మాన్ ద్వారా పరీక్షలు చేసుకోవాలని. కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు

## మాతృభాష వస్తే మరెన్ని భాషలైనా నేర్వవచ్చు



శాంతిపురం మండలం ఏప్రిల్ 23 మనం న్యూస్: కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ శెట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల బుధవారం సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య చేపట్టిన “మాతృభాషవస్తే మరెన్ని భాషలైనా నేర్వవచ్చు” అన్న ప్రాజక్టును పరిశీలించారు. ఈ రోజుల్లో మాత్రుభాషలోనే ఎక్కువమంది విద్యార్థులు విఫలంచెందుతున్నారని అలాంటిది కేవలం మాతృభాషలోని 26 సరళ పదాల ఆధారంగా “కన్నడ, తమిళం మరియు మళయాళ భాషలలో” విద్యార్థులు చదవడం రాయడం ఆనందదాయకంగా ఉందని, బోదించడానికి అనువైన సమయం లేకపోయినప్పటికి, బోధించడాని పుస్తకాలు లేకపోయినా కేవలం మాతృభాషా అధారంగా విద్యార్థులు సొంత ఆసక్తితో నేర్చుకొనేలా ప్రోత్సహించడం బాగుందని మెచ్చుకొన్నారు. ప్రాజక్టు రూపకర్త తీగల వెంకటయ్య ను కొనియాడినారు. కొద్దిమంది విద్యార్థులను పిలిచి, కన్నడభాష, తమిళ భాష మరియు మళయాళ భాషలను చదివించుకొని సంతృప్తిని వ్యక్తపరచారు. ఈ ప్రాజక్టు విషాయాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్ళాలని సూచించారు. విద్యార్థులకు ప్రశంశా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాటశాల విద్యా కమిటీ చైర్మన్ గంగులప్ప, ఉపాధ్యాయులు, పాటశాల విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## పహల్గామ్ ఘటన విచారకరం.

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23, మనం న్యూస్. పహల్గామ్ ఘటన విచారకరమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. పహల్గామ్ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన దాడిలో అమాయక ప్రజలు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. గాయపడిన వారు త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆకాంక్షించారు. దేశ భద్రత కోసం పని చేసేన వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని, మన సైనికుల ధైర్యం ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.




## ఘనంగా ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23,మనం న్యూస్. శ్రీకాళహస్తి ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ ఎనిమిదవ వార్షికోత్సవ%శీ% బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం కు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఎం ఈ ఓ లు భువనేశ్వరి, బాలయ్య, పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ విద్యా సంవత్సర%శీ% ఎస్ఎస్సి లో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## చిత్తూరు జిల్లా టాపర్ గా నిలిచిన (596 )మోహిత్..

**మోహిత్ పది ఫలితాల్లో స్టేట్ లోనే తృతీయ రాంక్..**



ఎస్ ఆర్ పురం ఏప్రిల్ 23 (మనం న్యూస్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో చిత్తూరు జిల్లా లోని బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో టాపర్ గా మోహిత్ నిలిచారు.. ఈయన 596 మార్కులు రాణించాడు.. ఈయన చిత్తూరు జిల్లా చిత్తూరు మండలంలోని ఎంఈఓ సెల్వరాజ్ చిన్న కుమారుడు మోహిత్ జిల్లాకే కాదు స్టేట్ మూడవ ర్యాంకు రావడంతో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పలువురు అధికారులు వారిని అభినందించారు..

## శీతలాంబ వారి విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



తొట్టంబేడు,ఏప్రిల్ 23,మనం న్యూస్: తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామంలో గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ శీతలాంబ వారి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు పెద్దకనపర్తి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీశ్రీ శీతలాంబ ఆలయ కమిటీ సభ్యులు శేష వస్త్రంతోమాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలుఅందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు స్కిట్ మాజీ చైర్మన్ గురు దశరథన్, అంజూరు రఘురామయ్య , భాస్కర్ నాయుడు,సుదర్శన్నాయుడు,జానకిరామా నాయుడు , మహదేవ్ రెడ్డి, కారకొల్లు హరిబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో బంగారుపాళ్యం మండలం మంగళపల్లి విద్యార్థిని ఏపీ హేమ 592 మార్కులతో మొదటి స్థానం



బంగారుపాళ్యం ఏప్రిల్ 23 మనం న్యూస్ : బంగారుపాళ్యం మండలంలో పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు 45 శాతం ప్రైవేట్ పాఠశాలలు 86 శాతం సాధించినవి. ఇందులో ప్రభుత్వ పాఠశాలలో మంగళ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 62 శాతం తంబుగాని పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 శాతం సాధించగా,మంగళ పల్లె పాఠశాల విద్యార్థులు హేమ 592,పునీత్ సాయి 584, హేమ 584 సాధించడం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలో సెయింట్ మేరీ 95 శాతం రాయల్ పబ్లిక్ పాఠశాల 71 శాతం సాధించగా విజేత పాఠశాల విద్యార్థి జాహ్నవి 587,ఉషోదయా విద్యార్థి 586, సెయింట్ మేరీ విద్యార్థి కుసుమ 580 మార్కులు సాధించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికార్ది పి నాగేశ్వరరావు తెలిపారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండా అవనతం.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23,మనం న్యూస్. జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండా అవనతం చేశారు. జనసేన ఇంచార్జి వినుత కోటా దంపతులు, జనసేన నాయకులు పెహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించారు.

జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణం లోని నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి వినుత కోటా జనసేన పతాకాన్ని అవనతం చేశారు. కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, సురేష్, దుమ్ము రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గాం ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన జనసేన నేతలు.




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23,మనం న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణం లోని నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయం అవరణలో ఇంఛార్జి వినుత కోటా, నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్, చిన్నతోటి నాగరాజు, భాగ్య లక్ష్మి, కొట్టిడి మదు శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, రమేష్ రెడ్డి, శారద, గాయత్రి, నిర్మల, చందు, శీను తదితరులు పాల్గొన్నారు.

## మధురమలై మండుతుంది అధికారులు కొంచెం ఇ టు చూడండి.



చౌడేపల్లి ఏప్రిల్ 23 మనం న్యూస్... చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లిపంచాయతీ లోని అటవీ పరిసర గ్రామాలైన పందిళ్ళపల్లి ముదిరెడ్డిపల్లి మేకల చిన్న పల్లి చుక్కావారి పల్లి. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రతిరోజు అడవికి నిప్పు పెడుతున్నారు. ఫారెస్ట్ అధికారులు గ్రామాలలో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహించాలని పలువురు చర్చించుకుంటున్నారు. కొందరు అధికారులు ఇంత రాత్రిలో మేము వచ్చి మంటలు ఆర్పడం కుదరదని చేతులెత్తేస్తున్నారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలు వర్ణనాతీతం. ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వంతో చర్చించి వైర్ లైన్స్ తదితర ఏర్పాట్లను చేయాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

## సోమల మండలంలో 76% ఉత్తీర్ణత



సోమల ఏప్రిల్ 23 మనం న్యూస్: సోమల మండలం బుధవారం వెలువడిన పదవతరగతి పరీక్షల ఫలితాలో మండల వ్యాప్తంగా 76% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శివరత్నమ్మ పేర్కొన్నారు. ఎంఈవో వివరాల మేరకు సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వంశి సాయి 571 మార్కులతో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించారన్నారు. కందూరు ఉన్నత పాఠశాల నందు కిషోర్ కుమార్ 561 మార్కులతో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. నంజంపేట ఉన్నత పాఠశాల నందు బిందుప్రియ 558 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పెద్ద ఉప్పర పల్లి ఉన్నత పాఠశాలలో భాను ప్రకాష్ 577 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉత్తీర్ణ సాధించారన్నారు. అలాగే సూరయ్య గారి పల్లెలో అస్మా 544 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కందూరులోని సాయి చరణ్ ప్రైవేట్ హై స్కూల్ నందు 580 మార్కులు సాధించిన దీపక్ మండలంలో మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. అన్ని పాఠశాలలో కలుపుకొని మండలంలో 76% ఉత్తీర్ణత సాధించడం జరిగినదని అన్నారు. పరీక్షల్లో పాస్ అయిన విద్యార్థులకు అందరికి ఎంఈఓ మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు




వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 23: వెదురు కుప్పం మండలం బొమ్మయ్య పల్లి పంచాయతీ దేవలంపేట నందు ఉన్న సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కరస్పాండెంట్ గుణశేఖర్ మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం ఘన విజయం మా విద్యార్థులు సాధించినందుకు కృతజ్ఞతలు చేశారు. ఉత్తీర్ణత సాధించిన సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ దేవలంపేట మొత్తం 17 విద్యార్థులకు గాను 17 మంది ఉత్తీర్ణత సాధించారు. 6 ఆరుగురు విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. మొత్తంగా 100% ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ గుణశేఖర్ తెలియజేశారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు లెజెండ్ విగ్రహం బహూకరించిన డాక్టర్ వై.ప్రవీణ్

**ధ్యాన్ చంద్ విగ్రహాన్ని ఆవిష్కరించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



తిరుపతి ఏప్రిల్ 23 మనం న్యూస్ : ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ బహుకరించిన హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహాన్ని శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణంలో ఏర్పాటు చేసి ఉన్న విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు . ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఉన్న శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో బుధవారం ఉదయం 11 గంటలకు జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ , తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు , క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . రాష్ట్ర శ్యాప్ చైర్మన్ చైర్మన్ ఏ. రవి నాయుడు, ముఖ్%ా

## పదవ తరగతి ఫలితాల్లో వివేకానంద పాఠశాల మండల టాపర్

**మండలంలో 1, 2 ర్యాంకులు వారివే**



శాంతిపురం మండలం ఏప్రిల్ 23 మనం న్యూస్:బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల 82.35 శాతం ఉత్తీర్ణత తో మొదటి స్థానంలో నిలిచింది. ఆ పాఠశాలకు చెందిన కే భవ్య 574 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. అలాగే ఏ సాహిత్య అంజుమ్ 568 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మండల టాపర్లుగా నిలిచిన వీరికి వివేకానంద పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విషయానికొస్తే మొత్తం 19 ఉన్నత పాఠశాలలకు కలిపి 57.45 శాతం ఉత్తీర్ణత సాధించారు. తులసి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన కె ఆర్ హిందూజా 567 మార్కులు, కెనుమాకులపల్లె జడ్పీహెచ్ఎస్ కు చెందిన బి గుణ శ్రీ 563 మార్కులతో టాపర్లు గా నిలిచారు.

## ఇల్లు దగ్ధం.. బాధితులను పరామర్శించిన టీడీపీ



శ్రీ కాళహస్తిరూరల్, ఏప్రిల్ 23,మనం న్యూస్. మండలంలోని వాగువేడు గ్రామ హరిజనవాడ కు చెందిని తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిట్టి బాబు ఇల్లుమంగళవారం రాత్రి దగ్ధం అయింది. అకస్మాత్ గా మంటలు రావడం వల్ల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సమాచారం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు , తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డిలు టీడీపీ నాయకులతో కలిసి అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి త్వరలోనే ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## హల్గామ్ ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య....

**రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్**



మదనపల్లి, ఏప్రిల్ 23,మనం న్యూస్: అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య మానవత్వానికి మచ్చ అని, అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యలను ఆయన ఖండించారుఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని, మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పఠాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండ దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.